సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 20 అక్టోబర్ 2024 : పేజీలు 8

# పోరుమామిళ్లలో తూనికల, కొలతలశాఖ అధికారులు తనిఖీలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో శనివారం తూనికల, కొలతల శాఖ అధికారులు వివిధ రకాల దుకా ణాల్లో తనిఖీలు చేపట్టారు. దుకాణాలలో తూకాలను పరిశీలించారు. ప్రతి వ్యాపారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత కాలపరిమితి పూర్తి అయిన వెంటనే తిరిగి తూకపు మిషన్లకు అనుమతి తీసుకోవటం, తూకపు రాళ్లకు ము ద్రలు వేయించుకోవటం చేయాలని అలాగే నిర్ణీత ధరల కంటే ఎక్కువ విక్రయిస్తే చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ రమేష్ రెడ్డి తెలిపారు.






# విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ప్రేమోన్మాది



గోపవరం, మేజర్‌న్యూస్: ఎన్ని కఠిన చట్టాలు అమలైన విద్యార్థినిలపై అఘాయిత్యాలు ఆగడం లేదు మృగాల ప్రవర్తనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. తనను ప్రేమించడం లేదని ఇంటర్మీడియట్ విద్యార్థినిపై ఓ ప్రేమోన్మాది పెట్రోల్ పోసి ఇప్పంటించిన ఘటన బద్వేల్‌లో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బద్వేల్ పట్టణంలోని రామాంజనేయ నగరకు చెందిన దస్తగిరిమ్మ ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరం చదువుతుంది. ఉదయం కళాశాలకు బయలుదేరిన దస్తగిరిమ్మను మాట్లాడాలని జక్కల విగ్నేష్ తన బైక్‌పై ఎక్కించుకొని సెంచరీ ప్లేవుడ్ దగ్గర గల నిర్మాణస్య ప్రాంతానికి తీసుకెళ్ళాడు. అక్కడ అతని ప్రేమను తిరస్కరించిందనే కోపంతో ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మంటలకు తాళలేక బాలిక కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స కోసం బాలికను 108లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కి తరలించారు. విగ్నేష్‌కి ప్రేమ వివాహమై భార్య గర్భవతిగా ఉన్నట్టు సమాచారం. అయితే ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణమని పేర్కొంటున్నారు. బాలిక బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విగ్నేష్ కోసం నాలుగు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు ఘనంగా చమర్తి జన్మదిన వేడుకలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్**



నేడు రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నాయకులు కార్యకర్తలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. రాజంపేట పార్లమెంటుకు సంబంధించి అన్ని నియోజకవర్గాలలో జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీనికి తోడు టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న పుట్టిన రోజు కావడం, అన్నమయ్య జిల్లాలో వైసీపీకి దీటుగా టిడిపి సీట్లు సాధించడంతో ఈసారి చెమ్మర్తి పుట్టినరోజు అందరికీ పండుగలా తయారైంది.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా పిలుపు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : ఆదివారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగే స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉపాధ్యాయులు స్వర్ణోత్సవ మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. సభలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ చెన్నూరు మండల అధ్యక్షులు నాగిరెడ్డి,ప్రధాన కార్యదర్శి వీరనారాయణ, గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవోపా కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

### అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్

వేంపల్లె,మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గండిక్షేత్రంలోని వాసవి నిత్యాన్నదాన సత్రంలో ఏర్పాటు చేసినట్లు వేంపల్లె అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని, జిల్లా అధ్యక్షునితో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేయనున్నట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షునిగా గూడూరు హరి కృష్ణ, వేంపల్లె నుంచి ముగ్గురికి జిల్లా కార్యవర్గంలో చోటు దక్కిందన్నారు. జిల్లాలోని అన్ని అవోపా యూనిట్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీంట్లో పాల్గొంటారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జమిలి ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదు

### కేంద్ర ప్రభుత్వం తుగ్లక్ ఆలోచన మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ సలావుద్దీన్




కడప అర్బన్, మేజర్ న్యూస్: కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తున్న జమిలి ఎన్నికల విధానం ఆచరణ సాధ్యం కాదని,అది తుగ్లక్ విధాన మని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, ప్రముఖ సంఘసే వకులు సయ్యద్ సలావుద్దీన్ మండిపడ్డారు శనివారం నగరంలోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు సంగటి మనోహర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన " ఎన్నికల అక్రమాలు ఈ వీ ఎం అవకతవకలు ఏక కాలంలో జమిలి ఎన్నికల నిర్వహణ విధానంపై చేర్చేందుకు నిర్వహించిన ప్రత్యేక చర్చా వేదికలో సలావుద్దీన్ ఆత్మీయ అతిథి గా పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి విధానాన్ని ప్రవేశపెట్టి దేశ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు జనరల్ ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు ఓటు వేయడానికే ప్రజలు గందర గోళానికి గురి అవుతారని అలాంటప్పుడు అన్ని రాష్ట్రాల ఎన్నికలు ఒకేసారి జరపడం ఎలా సాధ్య పడుతుందని నిప్పులు చెరిగారు వరుసగా మూడు సార్లు ప్రధాని అయిన నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి చేయడంలో వైఫల్యం చెందారని దానిని కప్పి పుచ్చు కొనేందుకు ఇలాంటి అనాలోచిత ప్రకటనలు చేస్తు న్నారని ఎద్దేవా చేశారు జమిలి ఎన్నికల విధానం ద్వారా ప్రజలను అయోమయానికి గురి చేయొద్దని సూచించారు దేశం లో అనేక మతాలు, కులాలు ఉన్నాయని వారంతా ఉగాది, రంజాన్, క్రిస్మస్ పండుగలను ఒకే సారి చేసుకో వాలని చెప్పడం లాగా ఉందని సలావుద్దీన్ ఎద్దేవా చేశారు.

## ప్రకృతి వ్యవసాయ విధానంలో వినూత్న పద్ధతి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం చంద్రగిరి గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి రైతు మహమ్మద్ భాష పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో వినూత్న పద్ధతిలో మోడల్ వేయడం జరిగింది. ఈ మోడల్ తయారీ విధానం నాలుగడుగుల బెడ్లు ఒక అడుగు కాలువతో మోడల్ తయారుచేసి బెడ్లుకు ఇరువైపులా ఒకవైపు గడ్డ జాతి, ముల్లంగి,క్యారెట్, బీట్రూట్, ఇంకో వైపు బెండకు మొటిక, చిక్కుడు, బెండ పెట్టడం జరిగింది. బెడ్ పై భాగాన ఆకు కూరలు ఒకటి తరువాత ఒకటి గోంగూర, మెంతి, చుక్కాకు,పాలకు మధ్య లో కూరగాయలు మొక్కలు మిరప ,టమోటా, వంగ,మొక్క తర్వాత మొక్క పెట్టడం జరిగింది. చుట్టూ రక్షణ పంటగా జొన్న వేయడం జరిగింది. ఇలా వేసుకోవడం వల్ల ఆకుకూరలు 15 రోజుల నుంచి ఆదాయం రావడం జరు గుతుంది. తర్వాత గడ్డ జాతి 60 నుండి 90 రోజులకు ఆదాయం రావడం జరుగుతుంది. తర్వాత కూరగాయలు ఇలా నిరంతరం రైతుకు ఆదాయం వచ్చే మోడల్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన వారు మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, సిడిఐ సుభాని, ఐసిఆర్‌పి ప్రవీణ, లక్ష్మిదేవి, జయలత, మునిలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీని వాస రెడ్డిలు సిబ్బందికి సూచించారు. కడప నగరం గాంధీ స్కూల్ వద్ద ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ వైర్స్ తగిలి చెట్టుకు మంటలు అంటుకోవడం జరిగింది. అదృష్టవశాత్తు స్కూల్ పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు. సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే ఎలక్ట్రికల్ సిబ్బందితో మాట్లాడి మరలా ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. నా అభ్యర్థనపై కేవలం ఒక గంట లోపల సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ వారి అభినందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు మరలా జరగకుండా అన్ని పాఠశాలల వద్ద ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు.

## గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని బ్యాంకు కాలనీ లో నివాసం ఉన్న ఆర్టీసీ కండక్టర్ పగిడి జయకర్ (59) అకస్మాత్తుగా గుండెపోటుతో క్యాంబెల్ హాస్పిటల్ నందు మృతి చెందారు . విషయం తెలియగానే శనివారం జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్ తమ సిబ్బందితో ఆయన ఇంటి వద్దకు వచ్చి ఆయన మృత దేహానికి నివాళులర్పించారు అనంతరం దహన సంస్కారాల కోసం ఆర్టిసి తరఫున వచ్చే సహాయం 15 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు దయాకర్ వృత్తి రీతిలో మంచి స్వభావం కలగాలని ఈయన మృతి చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఈయనకు గతంలోనే భార్య కూడా చనిపోయినది నలుగురు సంతానం ఉన్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదరించి అన్ని విధాల ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

### గత పాలనలో నోచుకోని వైనం - సిసి రోడ్డు ప్రారంభానికి భూమిపూజ




వేంపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించేందుకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు ఏర్పాటుకు పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత వైకాపా పాలనలో గ్రామాల్లో అభివృద్ధి నోచుకోని వైనం దాపురించిందన్నారు. గతంలో గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసిందేమి లేదన్నారు. సిఎం చంద్రబాబు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. అలాగే టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి మండలాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర, బాలకృష్ణారెడ్డి, వేమా కుమార్, డక్కారమేష్, మడక శ్రీను, జబిబుల్లా, సయ్యద్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలం, ఉప్పలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న కత్తెర పల్లె గ్రామంలో, గ్రామ పంచాయతీల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా, పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిన్న కత్తెర పల్లె గ్రామంలో 17 లక్షల అంచనా వ్యయంతో స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజలు చేయడం జరిగిందని వివరించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పల్లా గంగయ్య, వార్డు సభ్యులు భూమి పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డి వీరభద్రుడు, ఏపీవో గంగయ్య, ఈసీ ఉజ్వల్ రెడ్డి, పిఆర్ ఏ.ఈ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయభారతి, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## బీసీ హాస్టలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జమ్మలమడుగు మెజిస్ట్రేట్ ఎస్ భార్గవి



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గ మైలవరం మండలంలోని మైలవరం గ్రామంలో బీసీ హాస్టల్ బాలుర వసతిగృహం, బాలికల వసతి గృహాలను జమ్మలమడుగు మెజిస్ట్రేట్ శ్రీమతి ఎస్ భార్గవి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలతో మాట్లాడి వారి యొక్క వసతి సదుపాయాలని అడిగి తెలుసుకున్నారు. మైలవరం రాజా ఫౌండేషన్ డాడీ హోమ్ను సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులు, పెద్దవారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# రూ. 2లక్షల బీమా అందజేత



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకునందు ఖాతా ఉండి ఇటీవల మరణించిన ఒక వ్యక్తి కుటుంబ సభ్యులకి బ్యాంకు తర పున మేనేజర్ 2లక్షల బీమా చెక్కును అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోనిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి చెంగల్‌రెడ్డి అనే వ్యక్తి ఇటీ వల మృతి చెందారు. అయితే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు అతను ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా పొంది ఉండడంతో అతని కుటుంబ సభ్యు లకి భీమా చెక్కును అందజేశారు. మృతిని భార్య అసలు తమ భర్త జీవనజ్యోతి బీమ పొందిన విషయం తమకు తెలియదని బ్యాంక్ అధికారులు చొరవ చూపి మా చెక్కుఅందేలా వేశారని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆమె తెలియ జేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నవారికి ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన పథకాలు అందుబాటులో ఉన్నాయని, ఈ పథకాలను ప్రతి లబ్ధిదారుడు అందిపుచ్చుకోవాలని వారు తెలియ జేశారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు చంద్రశేఖర్, శశికళ పాల్గొన్నారు.

# వ్యవసాయ పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడి : ఏవో నాగమణి



రామాపురం మేజర్ న్యూస్: రైతులు తమ పంట పొలాలను సాగు చేసేటప్పుడు వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారిని వై. నాగమణి అన్నారు. మండలంలోని గోప గుడిపల్లి గ్రామంలోవేరుశనగ పంటలో క్షేత్ర దినోత్సవం సందర్భంగా శని వారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సమగ్ర వ్యవసాయ పద్ధతులు పాటించిన పాటించకుండ వేసినపొలానికి మధ్య దిగు బడిలో వ్యత్యాసాలను గమనించడం జరిగిందన్నారు. సమగ్ర వ్యవసాయ పద్ధతులు పాటించిన పొలంలో అధిక దిగుబడి రావడం జరిగిందని ఎందు కంటే సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర పురుగు మరియు తెగుళ్ల యాజమాన్యం చేయడం ద్వారా అధిక దిగుబడి కి దోహదం అయిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి వ్యవసాయ అధికారులు అలాగే కృషి విజ్ఞాన కేంద్రం కడప నుంచి శాస్త్రవేత్తలు రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మునగాకు ఆరోగ్యానికి మంచిది : సిడిపిఓ పద్మావతి



రామాపురం మేజర్ న్యూస్ : గర్భవతులు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో మునగాకు తీసుకోవాలని లక్కిరెడ్డి పల్లి సిడిపిఓ పద్మావతి తెలిపారు. మండలంలోనిగువ్వలచెరువు సెక్టార్ లోని బంగ్లాదేశ్ అంగన్వాడి కేంద్రం నందు శనివారం గర్భవతులకు బాలింతలకు మహిళలకు ఆరోగ్యం, ఆహారం పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళలు గర్భవతులు బాలింతలు తీసుకునే ఆహారంలో మునగాకు తీసుకుంటే విటమిన్ ఏ. విటమిన్ బి1,బి2 బి 3 బి 6. విటమిన్ సి. కాల్షియం క్యాల్షియం అన్ని ఉంటాయని ఇవి అన్ని గర్భవతులకు బాలింత లకు అవసరం అని ఆమె తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేనమ్మ పద్మజ అంగన్వాడీ టీచర్స్ బాలింతలు మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి ఉప సర్పంచులు వార్డు మెంబర్లు బాధ్యత తీసుకోవాలి



రామాపురం మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఉప సర్పంచ్‌లు వార్డు మెంబర్లు కూడా బాధ్యత తీసుకోవాలి ఎంపీడీవో జాషువా అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శని వారం 13 గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్‌లకు. వార్డు మెంబర్లుకు శిక్షణ తరగతులను నిర్వహించారు. సమావేశంలో ఆయన గ్రామ పంచాయతీల అభి వృద్ధికి ఉప సర్పంచులు వార్డుమెంబర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షబావ పరిస్థితుల్లో గ్రామాలలో అంటువ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి పట్నాయక్ ఏవో చాన్ భాష ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు తప్పనిసరి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలం లో వ్యవసాయదారులు అధికారుల సూచనలను సలహాలను తప్పనిసరిగా పాటించాలని రైల్వేకోడూరు వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. మండలం లోని నారాయణ రాజుపోడు, ఉర్లగడ్డపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది,అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని తెలిపారు. ముఖ్యంగా పంటలకు వచ్చే తెగుళ్లు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి ప్రతి పంటకొచ్చే తెగుళ్ల విషయాన్ని సంబంధిత వ్యవ సా య కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్య క్రమం లో పశు వైద్యులు విహెచ్ఎతో పాటు పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 90 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ





రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ సంపూర్ణ గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం ముక్కాసాయి వికాస్‌రెడ్డి 90 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్‌రోడ్డు రహదారి నిర్మాణానికి ముక్కాసాయి వికాస్‌రెడ్డి, ఎమ్మె ల్యే అరవ శ్రీధర్ భూమిపూజ చేసారు. పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువుపల్లి, కొర్లకుంట, చలంపాలెం పుల్లం పేట మండలం బావికాడపల్లి పంచాయతీ రామపురం గ్రామాలలో లి90 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి రైల్వేకోడూరు నియోజక వర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖ అధికా రులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు,

# పాము కాటుతో మహిళ మృతి

రామాపురం మేజర్ న్యూస్ పాము కాటుతో షేక్ తహరిన్ అనే మహిళ మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని హస్నాపురం పంచాయతీ హస్నాపురం కస్పా కు చెందిన షేక్ తహరిన్ సెప్టెంబర్ 27వ తేదీన పాము కాటుకు గురవడంతో తన కుటుంబీకులు మెరుగైన చికిత్స కోసం బెంగళూరు విక్టోరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 18వ తేదీన మృతి చెందినట్లు బంధువులు తెలపారని ఆయన అన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసామన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు 31 వరకు గడువు పెంపు

## అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ ప్రవేశా లకు ఈ నెల 31వ తేదీతో గడువు ముగుస్తుందని అన్నమయ్య జిల్లా విద్యా శాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి,ఓపెన్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓపెన్ స్కూల్స్‌లో ప్రవేశాలకు గడువు పెంచాలంటూ అన్ని వర్గా ల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ నాగేశ్వరరావు స్పందించి ముగిసిన గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించాలని తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు నని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో ఈ నెల 26 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకో వచ్చునని, ఈ నెల 30,31 తేదీలలో రూ.500లు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు నని తెలియజేశారు. ఈ నెల 31వ తేదీ తర్వాత ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఓపెన్ స్కూల్స్ ప్రవేశాలకు గడువు పెంచడం జరగదన్నారు. ఓపెన్ స్కూల్స్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ప్రవేశం పొందాలనుకునే వారు సమీపంలో ఓపెన్ స్కూల్స్ అధ్యయన కేంద్రం ద్వారా గాని,మండల విద్యాశాఖ అధికారి కార్యాల యం ద్వారా గాని,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ద్వారా గాని సంప్రదించి ప్రవేశం పొందవచ్చునని వారు తెలియజేశారు.

# మహిళల కబడ్డీ పోటీలకు రాజంపేట విద్యార్థినులు ఎంపిక



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ చిత్తూరు ఎస్.వి.సి.ఇ. కళాశాల లో జరిగిన దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ మహిళల పోటీల ఎంపికల్లో, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట కు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ విద్యార్థినులు తమిళనాడు లోని అలగప్ప విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొననున్నారు.

**ఎంపికైన విద్యార్థినులు :**

జి. మానస – ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

కె. అకిలా రెడ్డి – కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్

విద్యార్థినుల క్రీడా ప్రతిభకు అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ, సి. యల్లారెడ్డి, డా. బి. నాగముని (శారీరక విద్య విభాగం–ఎ.ఐ.టి.ఎస్) శ్రీ సైఫుల్లా (శారీరక విద్య విభాగం–ఎ.ఐ.టి.ఎస్) హెచ్ఓడీలు అభినందనలు తెలిపారు.

# కొల్లు రవీంద్రతో భేటీ అయిన ముక్కా రూపానంద రెడ్డి



రైల్వకోడూరు, మేజర్ న్యూస్ ప్రభుత్వ రంగ సంస్థలో సామాజిక బాధ్యత వహించి సంబంధిత గ్రామాల్లోని ప్రజల కు కార్పొరేట్ సోషల్ రెస్పా న్సిబిలిటీలో భాగంగా అభివృది ధ్కి మౌలిక రంగాల వసతులు కల్పనకు, యువతకు ఉద్యోగ ఉపాధిలో అవకాశాలను కల్పించడం ద్వారా సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయం, ఈ దిశగా కూటమి ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గనుల వలన ప్రభావితం అయ్యే ప్రాంతాల ప్రజ లకు చేయూతని ఇవ్వాలని కోరిన రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి గనుల శాఖ మంత్రులను శనివారం అమరావతిలో కలిసి కోరారు, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మంగంపేట గనుల ద్వారా ప్రభావితం అవుతున్న పలు గ్రామాల ప్రజలకు రక్షక మంచినీటి సౌకర్యం, వికలాంగులకు చేయూత, మహిళ స్వయం సమృద్ధి సాధించడం కోసం, పేద ప్రజలకి నాణ్యమైన విద్య అందించడం కోసం, సహా యాలను అందించాలని అందుకు అవసరమైన కార్యాచల ప్రణాళికను రూపొందించాలని మరోసారి మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని ముక్కా తెలిపారు.

# 'బాబు' బాటలో పయనిస్తా, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా: ముక్కారూపానంద రెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు బాటలో పయనిస్తానని ఆయన స్ఫూర్తితో రైల్వేకోడూరు నియో జకవర్గాన్ని అభివృద్ధిని సాధిస్తానని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలిచ్చిన స్ఫూర్తితో నియోజకవర్గాన్ని విజయవంతంగా నడిపిస్తానని ఆయన అన్నారు. పల్లె పండుగ ద్వారా ఐదు మండలాలలో అభివృద్ధిని చేపట్టామని గ్రామీణ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచి అవసరమైన పల్లె బాటలో సిసి రోడ్లను కోట్లాది రూపాయలను వెచ్చించి వేస్తున్నామని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట పెనగలూరు ఓబుల వారిపల్లె చిట్వేలి కోడూరు ప్రాంతాలలో పల్లె పండుగ విజయవంతం అయిందని ఆయన అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు చూపిస్తున్న ఆదరణ బరువు రానిదని వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు. ఐదు మండలాలలో దళిత బడుగు బలహీన వర్గాల మైనార్టీల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తానని అన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం ప్రకటనలతోని కాలయాపన చేసి ప్రజల నుండి తిరస్కారం పొందినదని ఆయన అంటూ ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం చెప్పిందే చేస్తున్నదని అభివృద్ధి చేసి చూపిస్తున్నామని ముక్కా రూపానందరెడ్డి అన్నారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మునక ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి వారికి పునరావాస కేంద్రాలలో ఏర్పాట్లు చేశామని అన్నారు. అధికారులు అధికారులు చొరవతో ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరతలను పూర్తి చేసి మంచి ప్రభుత్వానికి చేయూత నివ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను పూర్తిగా తీసుకొని ప్రతి మండలాన్ని అభివృద్ధి చేసి ప్రజలచే మన్ననలను పొందేటందుకు నిరంతరం అంకిత భావంతో పనిచేస్తానని ముక్కా రూపానంద రెడ్డి అన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ





పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం బావికాడపల్లి గ్రామపంచాయతీలోని రామాపురం గ్రామంలో పల్లెపండుగ, పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమములో భాగంగా ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిమెంటు రోడ్డు నిర్మాణము కొరకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి కొబ్బరికాయలుకొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీవో కుమారి జయశ్రీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరే సుధాకర్‌నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు, చుండు ఈశ్వర్‌నాయుడు, రెడ్డయ్య, నరసింహులు, బత్తినవేణుగోపాల్ రెడ్డి, నర్సాపురం శివాజీ, పోలు ప్రేమ కుమార్, పసుపులేటి వెంకటరమణ, కొండేటి చెంగయ్య, కుప్పాల మల్లి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుదాం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని ప్రజలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. శనివారం మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీల శేష్ మహల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అమాంతం పెరిగిపోతున్న కాలుష్యం భారి నుండి మనం బయటపడాలంటే మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. పట్టణంలో పచ్చదనం – చల్లదనం అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రతి శని, ఆదివారాల్లో పట్టణంలో మొక్కలు నాటుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ చాంద్ బాషా, టిడిపి నాయకులు గిరి, నవీన్ చౌదరి,నాగార్జున బాబు, పూలకుంట్ల హరిబాబు, మంజు పాల్గొన్నారు.

## టిఎన్. జె ఎస్ రెడ్డి కాలనీలో సౌకర్యాలు ఏర్పాటు చేయండి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తంబళ్ల పల్లె మండల కేంద్రంలోని టిఎన్ జయసూర్య రెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు శనివారం ఎంపీడీవో ఉపేందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. కాలనీలో 150 కుటుం బాలకు పైగా ఉన్నారనీ, సిసి రోడ్లు, మురికినీటి కాలువలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మౌలిక సదుపాయాలు కల్పనలో చొరవ చూపాలని ఎంపీడీవోకు లిఖిత పూర్వపు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆకుల రెడ్డప్ప రెడ్డి, చంద్రశేఖర్, నారాయణరెడ్డి, ఈశ్వరప్ప, మదన్ మోహన్ రెడ్డి, మంజునాథరెడ్డి, శంకర ఉన్నారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

### యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట భువనగిరిపల్లె కు చెందిన జనసేన నాయకులు పూల మురళి నూతన మీనాక్షి ట్రేడర్స్ సిమెంట్ దుకాణం రాజంపేట బైపాస్ నందు ప్రారంభించారు. శనివారం మురళి ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంటు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు వెళ్లి దుకాణం ను సందర్శించి మురళిని ఆశీర్వదించి వ్యాపారం దినదని అభివృద్ధి జరగాలని ఆకాంక్షించి . యువత వ్యాపార రంగాలలో ముందుండి ఆర్థికంగా బలపడాలని తన వంతు సహకారం ఎప్పుడూ వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పూల మురళి,కోలాటం హరికృష్ణ, చింతల శివ, కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల మరణం బాధాకరం

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ చదువుకొని భవిష్యత్తులో వారి తల్లిదండ్రులకు ఆసరాగా నిలబడాల్సిన ముక్కు పచ్చలారని విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని ఆ రెండు కుటుంబాలకు చెందిన తల్లిదం డ్రుల కడుపు కోత వర్ణనాతీతమని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కురబలకోట మండలం దాదంవారిపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ చెట్లవారిపల్లెకు చెందిన యశ్వంత్ కుమార్ రెడ్డి(19), మలిగివారిపల్లెకు చెందిన అజయ్ కుమార్ రెడ్డి(19) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన తెలిసిందే. శనివారం ఇరువురి విద్యార్థుల తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, వందలాది ప్రజల అశ్రునయనాల మధ్య అంత్య క్రియలు జరిగాయి. జయచంద్రారెడ్డి ఇరువురి అంత్యక్రియల్లో పాల్గొని వారి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కెవి రమణ, మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, తరుగు శివారెడ్డి,జనసేన రాజారెడ్డి, సాంబశివారెడ్డి, వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకై స్వేచ్ఛ కోసం నడక

### - ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్ నాయక్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించడమే అందరి లక్ష్యంగా అక్రమ రవాణా నిర్మూలన కోసం స్వేచ్ఛ కోసం నడక అనే బహుత్తర నిశ్శబ్ద నడకను వాక్ ఫర్ ఫ్రీడమ్ అను కార్యక్రమాన్ని ఏ21 ఆస్ట్రేలియా, ద మూమెంట్ ఇండియా ముంబై శ్యామ్ వారి సహాయ సహకారాలతో ప్రపంచవ్యాప్తంగా 95 దేశాలలో 110 ప్రదేశాల్లో చేపట్టిన మానవ అక్రమరవాణా నిర్మూలన ర్యాలీని శనివారం మదనపల్లి పట్టణంలో గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్‌నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలన్న అందరి భాగస్వామ్యంతో నిర్మూలనకు కృషి చేస్తామని ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించ గలిగే రోజులు తీసుకొస్తామని,ఎవరైనా మానవ క్రమ రవాణా చేస్తుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 55 ప్రాంతాలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిఐ చాంద్ బాషా, గ్రామ జ్యోతి సొసైటీ వ్యవస్థాపకులు సుభద్ర, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సుబ్బారెడ్డి, మౌలానా అంజాద్ ఖాన్, ఐసిడిఎస్ రమణమ్మ, సి.ఎస్ వేమ నారాయణ, గణేష్, భాను, శివాజీ, బొజ్జప్ప వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. జడ్పీ హైస్కూల్ నందు సమావేశాన్ని నిర్వహించి పిల్లలుకు అవగాహన కల్పించి జడ్పీ హైస్కూల్ నుండి అంబేద్కర్ సర్కిల్ సిటిఎం రోడ్ బెంగళూరు బస్టాండ్ అనిబిసెంట్ సర్కిల్ జడ్పీ హైస్కూల్‌కు పిల్లలు సైలెంట్ వాక్కును నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ద మూమెంట్ ఇండియా ఏ21, ఆస్ట్రేలియా గ్రామజ్యోతి సొసైటీ తరఫున అప్లికేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.

## అభ్యసన వైకల్యంపై అవగాహనే లక్ష్యం

తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ దివ్యాంగ చిన్నారుల్లో అభ్యసన వైకల్యంపై అవగాహనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు భవిత కేంద్ర అధ్యాపకులు రేఖ, శ్రావణి తెలిపారు. శనివారం ప్రపంచ డిస్లెక్సియా(అభ్యసన వైకల్యం) వారోత్సవాలలో భాగంగా అభ్యసన వైకల్యంపై తంబళ్లపల్లె పురవీధుల్లో దివ్యాంగుల తల్లిదండ్రులు, దివ్యాంగ పిల్లల తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్దిష్ట అభ్యాస వైకల్యాల పై అవగాహన కల్పించాలి, దివ్యాంగ చిన్నారుల్లో పురోగతిని పెంచాలి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సాంబశివ, కేర్ టేకర్ రత్న, అంగన్వాడీ, పాఠశాల సిబ్బంది, దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు.

## తుప్పు పట్టిన విద్యుత్ స్థంబాన్ని మార్చాలి

**బిజెపి మహిళా నాయకురాలు డిమాండ్**



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : జమ్మలమడుగు పట్టణం నాగులకట్ట వీధిలో ఇనుప విద్యుత్ స్థంభం తుప్పు పట్టి కులెందుకు సిద్దంగా ఉన్నదని తక్షణమే విద్యుత్ స్తంబాన్ని మార్చాలని బీజేపీ మహిళా నాయకురాలు మెరుగు అరుణకుమారి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సంజామాల మోటు నుండి నాగులకట్ట వీధికి నిత్యము వందలమంది ప్రజలు వివిధ అవసరాల రీత్యా తిరుగుతూ ఉంటారు ప్రస్తుతం ఈ విద్యుత్ స్తంభం ఎప్పుడైనా కులే ప్రమాదం ఉన్నదని తక్షణమే స్తంబాన్ని మార్చి కొత్త స్తంబాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## రామనపల్లి బీసీ కాలనీలో మద్యం షాపు పెట్టవద్దు

**మద్యం షాపు పెట్టడంపై స్థానిక మహిళల నిరసన**



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని రామనపల్లె గ్రామపంచాయతీ బీసీ కాలనీలో మద్యం దుకాణం పెట్టవద్దని ఆ కాలనీ మహిళలు శనివారం పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ మద్యం షాపు పెట్టడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అయినా మద్యం దుకాణాలు గ్రామాలకు వెలుపల దూరంగా పెట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. గతంలో మద్యం దుకాణాలు ఇక్కడ పెట్టడం వల్ల మహిళలమైన తామంతా కూడా ఎన్నో ఇబ్బందులు ఆటంకాలు ఎదుర్కోవలసి వచ్చిందని మళ్లీ ఇప్పుడు మద్యం దుకాణం ఇక్కడ పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చొరవ తీసుకొని ఇక్కడ మద్యం దుకాణం పెట్టకుండా వేరే ఎక్కడైనా పెట్టే విధంగా ఆ మద్యం దుకాణం యజమానులకు సూచించాలని వారు పత్రిక ముఖంగా విన్నవించుకున్నారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మహిళలు,విద్యార్థులు ఆ మద్యం దుకాణం గుండా వెళ్లాల్సి వస్తుందని అక్కడ ఏవైనా సమస్యలు ఎదురైతే ఎవరు బాధ్యులని వారు మద్యం దుకాణం ఏర్పాటుపై మండిపడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ రామనపల్లి బీసీ కాలనీలో మద్యం దుకాణం వద్దని మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల ఉన్నతాధికారులు అందరికీ కూడా విన్నవించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థినిపై హత్యయత్నం ఘటనను తీవ్రంగా ఖండించిన బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్‌చ్చార్జి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండలం న్యూస్ సెంచరీ ప్లైవుడ్ కంపెనీ సమీపాన ఇంటర్ విద్యార్థినిపై హత్యాయత్నం ఘటనను బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్‌చ్చార్జి విజయమ్మ, బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని పేర్కొన్నారు, ఎస్పీతో మాట్లాడి వీలైనంత త్వరగా నిందితున్ని పట్టుకొని చట్టపరంగా శిక్షలు పడేలా చూసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరినట్లు పేర్కొన్నారు.

## మైనర్‌బాలిక దస్తగిరిమ్మను కడప రిమ్స్‌లో పరామర్శించిన బద్వేల్ ఎమ్మెల్యే సుధా



గోపవరం, మేజర్‌న్యూస్: శనివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని రామాంజనేయ నగర్‌కి చెందిన దస్తగిరిమ్మ పట్టణంలోని ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో ఇంట ర్మీడియట్ చదువుతూ శనివారం ఉదయం సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ దగ్గర కాలిన దేహంతో బిగ్గరగా అరుస్తూ ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తీసుకెళ్లడం జరిగింది. ఇది తెలిసిన వెంటనే బద్వేల్ నియోజక వర్గ శాసనసభ్యురాలు డా.దాసరి సుధ వెంటనే రిమ్స్ దగ్గరకు వెళ్ళి బాలికను పరామర్శించి డాక్టర్స్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అక్కడి నుండే జిల్లా ఎస్పీతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి ఘటనకు గల కారణాలను తెలుసుకొని నిందితులను వెంటనే పట్టుకొని కటినంగా శిక్షించాలని కోరారు. వారి తల్లి తండ్రులను పరామర్శించి వై.యస్.ఆర్ పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని దైర్యం కల్పిస్తూ ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకుడు సాయి దత్త ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల సమస్య పరిష్కారం

**సూర్య వార్తకు స్పందన**



తొండూరు, మేజర్‌న్యూస్: మురుగు నివారించాలి అనే శీర్షిక సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి గత 10 సంవత్సరాలుగా మురుగు నీటి సమస్యను ఉన్న ఈరోజు ఉదయం బూచుపల్లె గ్రామంలో మురుగు నీటిని డోజర్ సహాయంతో తోలగించారు. విష జర్వల విజృంచిక ముందే పంచాయతీ కార్యదర్శి సెక్రటరి స్పందించి చర్యలు చేపట్టార్ను దీంతో గ్రామస్తులు అధికారులకు సూర్య దినపత్రికకు అభినందనలు తెలిపారు.

## సర్వీస్ ఇనాం భూములను క్రమబద్ధీకరించాలి

**గ్రామ సర్పంచ్ పోలా వరలక్ష్మి**




రాజుపాళెం, మేజర్‌న్యూస్: రైతులకు ఇబ్బందిగా మారిన సర్వీస్ ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ పోలా వరలక్ష్మి డిప్యూటీ తాహసశీల్దార్ మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు శనివారం సచివాలయంలో రీ సర్వేకు వచ్చిన భూ సమస్యల పరిష్కారగ్రామసభను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రీ సర్వే అయిన తర్వాత రైతుల వన్ బి ఖాతాలో సర్వీస్ ఇనాం భూమి అని నమోదు కావడం వల్ల రిజిస్టర్ కార్యాలయంలో ఈ భూములు రిజిస్టర్ కావడం లేదన్నారు 87 ఎకరాలు సర్వీస్ ఇనాం భూములు ఉన్నాయని అందులో 72 మంది రైతులు ఉన్నారన్నారు గతంలో ఈ భూములు రిజిస్ట్రేషన్లు అయ్యాయన్నారు ఈ భూములు రిజిస్టర్ అయ్యేటట్లుగా మార్పు చేయాలన్నారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు అలాగే భూమి నమోదులో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సతీష్ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం 2005 పై, ప్రతి పౌరుడు అవగాహనను కలిగి ఉండాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని నల్లబల్లె గ్రామ సచివాలయంలో రైతులకు అలాగే సచివాలయ సిబ్బందికి,రైతు సేవా కేంద్ర సిబ్బందికి సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి, సమాచార పౌర అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పొంది, ఎక్కడైన అవకతవకలు జరిగితే సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారము అడగవచ్చునని తెలిపారు. ప్రతి పౌరుడు భారత దేశంలో నిర్భయంగా సమాచార హక్కు చట్టం సెక్షన్ 6 7(1) ప్రకారం సమాచారం అడిగే హక్కు ఉందని తెలిపారు. అధికారులు సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు ఒక వేళ ఇవ్వకపోతే అప్పిలేటు అధికారి కి సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చును అని తెలిపారు. సమాచారం ఇవ్వని అధికారుల పైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారు అని తెలిపారు. దరఖాస్తు దారుడు అడిగిన సంచారము ను నిర్దేశించిన సమయంలో తప్పనిసరి గా ఇవ్వాలి అని తెలిపారు. ఈ చట్టం ద్వారా పారదర్శకంగా, నిజాయితీగా పథకాలు అమలు చేసే విధంగా అధికారులు పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలతిమ్మయ్య గారి పల్లెలో పల్లె పండుగ కార్యక్రమం



చక్రాయపేట,మేజర్‌న్యూస్: సురభి గ్రామపంచాయతీలోని బాలతిమ్మయ్య గారి పల్లెలోనీ ఎస్సీ కాలనీలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులను కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీటెక్ రవి సారధ్యంలో చక్రాయపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, ఏపీఓ రవిలు హాజరయ్యారు వీరితోపాటు అమర ,పూర్ణ, కిషోర్, ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న ముద్దాయిని అరెస్టు చేసిన ఎస్ఐ కొండారెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : అటెంప్ట్ మర్డర్ కేసులో గత ఏడు నెలల నుండి పరారీలో ఉన్న పోరుమామిళ్ల గిరినగర్ కు చెందిన చాటకొండు గురయ్యా 37 సం"లు అను ముద్దాయిని శనివారం ఉదయం పోరుమామిళ్ల లోని సీతారామపురం క్రాస్ రోడ్డు వద్ద పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి అతనిని అరెస్టు చేసి బద్వేల్ కోర్టుకు రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా మలేరియా అధికారి మనోరమ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల అర్బన్ పరిధిలోని నగరిగుట్టలో జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పర్యటించారు.ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వహిస్తున్న లార్వా సర్వేను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి మనోరమ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని మనోరమ అన్నారు. పులివెందుల ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఫ్రైడే – డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలి అని డాక్టర్ : ఖాజా మొద్దీన్ అన్నారు. కార్యకమములో మెడికల్ కాలేజీ ఎస్.పి.యం. డిపార్ట్మెంట్ డాక్టర్ కేశవ. జిల్లా ఎపిడెమియాలజిస్ట్. ఖాజా మొద్దీన్, డాక్టర్ స్నేహ ప్రతుశ్య, డాక్టర్ శాంత కుమార్. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, హెల్త్ ఎడ్యుకేటర్. లక్ష్మి కల్యాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### వేంపల్లె శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి

వేంపల్లె, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వేంపల్లె శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలకు వివిధ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కడప ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వంశీ విహారి, డాక్టర్ సాయిచరిత లచే వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బిపి, షుగర్, క్యాన్సర్, రక్తహీనత, థైరాయిడ్, ఉబ్బసం, విష జ్వరాలు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందిస్తారన్నారు. వేంపల్లె పట్టణ ప్రజలు, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వర్షాలకు ఇళ్లు నేలమట్టం

### ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని భరోసా



వేంపల్లె, మేజర్‌న్యూస్: అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత మూ డు రోజుల పాటు కురిసిన వర్షాలకు ఇళ్లు నేలమట్టం అయ్యింది. స్థానిక రజక వీధికి చెందిన గురుప్రసాద్ రజక వృత్తి చేసుకుంటూ ఒక బాడిగ ఇం ట్లో జీవనం సాగిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు అతని ఇళ్లుపూర్తిగా నేలమట్టం కావడంతో ఇంట్లో ఉన్న సామగ్రి మొత్తం ధ్వంసమ య్యాయి. దీంతో స్థానిక తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ఆ ఇంటిని పరిశీలించి, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేషారెడ్డి, నాగభూషణం, చైతన్య, యాసిన్, గంగాధర్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన స్థితిలో ఉన్న పోరుమామిళ్ల రోడ్లు

### పట్టించుకోని నాయకులు- అధికారులు



పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు అద్వాన్నంగా ఉండటంతో జనజీవనం అస్తవ్యస్తంగా సాగుతుంది. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు జలమయమై చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పోరుమామిళ్లలోని ఫైర్ ఆఫీస్ నుండి మలకత్తువ వరకు 25 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినప్పటికీ అవి సకాలంలో పూర్తి కాకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాన వస్తే చాలు ప్రజలు రోడ్లపైకి రావడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన మురికి నీరంతా రోడ్డుపై ప్రవహిస్తుంది. 2024 మే నెలలో సాధారణ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆగిపోయాయి. రోడ్డుపై అక్కడక్కడ గ్యాప్ లు వదలడంతో చిన్న వాటి వర్షం పడిన అక్కడ నీరు నిలిచి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే రోడ్లపై అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో ఆ గుంతలలో నీరు చేరి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇక పోరుమామిళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పలు వీధులలో రోడ్లు దుర్భరంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా రోడ్ల వెంబడి గుంతలు పడి నీరు నిలిచి ప్రజాజీవనం అస్తవ్యస్తం గా మారుతుంది. పలు వీధులలో చెత్తకుండీలు సరిగా లేక కసువు, వ్యర్థాలు రోడ్లపైకి వచ్చి దుర్గంధ పూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. కుక్కలు, పందులు ఈ దుర్గంధ వాతావరణాన్ని మరింత అధికం చేస్తున్నాయి. ఫలితంగా దోమలు అధికమై పిల్లలు, వృద్దులు పలు అంటురోగాల బారిన పడుతున్నారు. పలువీధులలో గతుకుల రోడ్లతో ప్రజలు సతమతమవుతున్నారు. వర్షం పడితే చాలు చిన్న పిల్లలు, విద్యార్థులు, మహిళలు బయటికి రావడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన ప్రజల ఇబ్బందులను పట్టించుకుని వీధులలో చక్కటి సిమెంట్ రోడ్లు వేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## యువత మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి




మైదుకూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన కళాశాలలో విద్యార్థులకు మరియు అధ్యాపకులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నెహ్రూ యువకేంద్రం, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ ట్రస్ట్ నిపుణులు శ్రీ మాలకొండయ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అలాంటి యువత మాదకద్రగాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం అన్నారు. ముఖ్యంగా గంజాయి పొగాకు, గుట్కా, పాన్ లాంటి మాదకద్రవ్యాల పట్ల అవగాహన కలిగి తమ కుటుంబాన్ని తమ గ్రామాన్ని మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆర్గనైజర్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ ట్రస్ట్ నిపుణులు మాలకొండయ్య ప్రసంగిస్తూ మాదకద్రవ్యాల వాడటం వలన యువతకు కలిగే నష్టాలను వివరించారు ముఖ్యంగా మాదకద్రవ్యాలు నిర్మూలిద్దాం దేశ అభివృద్ధికి తోడ్పడుదాం అంటూ నినాదించారు. మాదకద్రవ్యాల వాడకం పంపిణీ మరి అమ్మట చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలు అరెస్టులు కేసులు, జైలుకు పోవడం లాంటి అనర్థాలు కలుగుతాయి అని తద్వారా ఆర్థిక సమస్యలు అప్పుల్లో పడటం మరియు దొంగతనం లాంటి నేర కార్యక్రమాలకు ప్రేరణ కలిగిస్తాయని, మాదకద్రవ్యాలు మానసిక రుగ్మతలు ఆత్మహత్య ఆలోచనలు, తీవ్రమైన డిప్రెషన్ లాంటి సమస్యలకు దారి తీస్తుంది కానుక విద్యార్థులు యువత పెడదారిన పడకుండా తగిన సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల పట్ల జాగరుకులై ఉండటమే కాక తమ తోటి విద్యార్థులను, గ్రామ ప్రజలు మాదకద్రవ్యాల పట్ల అవగాహన పెంపొందించాలని, వారిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి సుభాన్ సాహెబ్, ఆర్ఆర్సి కోఆర్డినేటర్ శ్రీ అయ్యవారి రెడ్డి, జంతువులు డాక్టర్ నరసింహారావు, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పాములూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భావించి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు జిల్లా ఉన్నతాధికారులు హజరై పాల్గొంటారన్నారు. అలాగే ఎన్నికల ముందు పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై హామీలు ఇస్తున్నారే తప్ప పరిష్కారంలో చిత్తశుద్ధి చూపడం లేదని, వీటిపై సమస్యల సాధనకు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పోరాటాలు నిర్మించేందుకు మహాసభలను వేదికగా చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మహాసభల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు పెద్దఎత్తున హజరై విజయవంతం చేయాలని కోరారు. నేడు ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్లో మహాసభ జరగనుంది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, హెచ్ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మేరీ, గుప్తా పాల్గొన్నారు.

# ఇసుక క్వారీని పరిశీలించిన డిఎస్పి సుధాకర్



నందలూరు, మేజర్ న్యూస్ నందలూరు మండలంలోని టంగుటూరు గ్రామ పంచాయతిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుకక్వారీనీ రాజంపేట డిఎస్పి. ఎన్. సుధాకర్, రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి. రమణ, నందలూరు ఎస్ఐ. వెంకటేశ్వర్లుతో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ క్వారీ నిర్వహులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. వచ్చే వాహనాలు వెళ్లి వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూసుకోవాలని, సమయ పాలన తప్పక పాటించాలని సూచించారు. ప్రభుత్వం ట్రాక్టర్ ఎడ్ల బండ్లు ద్వారా స్థానికంగా ఇసుక ఉచితంగా పంపిణీ చేయాలని వచ్చిన జి.ఒ.ను నిర్వహకుల దగ్గర నుండి తీసుకొని పరిశీలించారు. కార్యక్రమంలో క్వారీ నిర్వాహకులు, పోలీస్ కానిస్టేబుల్ దర్బార్ భాష, స్థానికులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల ఆందోళనకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లను కొనసాగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వాలంటీర్లు చేపడుతున్న ఆందోళనకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సంపూర్ణ సంఘీభావం తెలిపారు.శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లందరిని కొనసాగిస్తామని,10 వేలు వేతనం వాలంటీర్లు అందరికీ ఇస్తామని హామీఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని, ఇప్పటికీ వాలంటీర్ల బకాయి వేతనాలు కానీ,కొనసాగింపుపై స్పష్టతగానీ, పెంచుతానన్న వేతనంపై క్లారిటీ ఇవ్వటం లేదని ఆరోపించారు. తక్షణం కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి, వెంకటరమణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి పాల్గొన్నారు.

# బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మానవ అక్రమ రవాణా నిషేధి దినోత్సవం సందర్భంగా దీని మూమెంట్ ఇండియా ముంబై ఆర్గనైజేషన్ వారి సహకారంతో నైబర్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిషేధ బాలల సంరక్షణ మీద అవగాహన కార్యక్రమాన్ని వాక్ ఫర్ ఫ్రీడం ర్యాలీని నిర్వహించడం జరిగిందని సంస్థ అధ్యక్షులు నాగేశ్వర్ తెలియజేశారు. కార్యక్రమం గురించి మాట్లాడుతూ చిన్నపిల్లలను పట్టణ ప్రాంతంలో రవాణా చేసి భిక్షాటన హానికర పనుల నందు బాలికలను ఉపాధి పేరుతో వ్యభిచార గృహాల కు తరలిస్తున్నారని అలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ప్రభుత్వ సంస్థలు మరియు చట్టంగా సంస్థలు అడ్డుకొని రక్షిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమానికి మండల విద్య శాఖ అధికారి 2 రవీంద్రనాయక్, జిల్లా బాలల సంరక్షణ అధికారి వినోద్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సుమలత, పిఓ రవికుమార్ రామలక్ష్మి, సంరక్షణ లీగల్ అధికారి కౌరున్, బాబు బాలాజీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎస్.టి.ఈ సభ్యత్వం విద్యార్థులకు ముఖ్యం

## - మిట్స్ కళాశాలలో ఐఎస్‌టి.ఈ విద్యార్థి చాప్టర్ ప్రారంభం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టిఈ) విద్యార్థి చాప్టర్ ప్రారంభోత్సవం కార్యకమాన్ని ఏర్పాటు చేశారు. కార్యకమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బి.ఈశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం మరియు సెక్రటరీ-కమ్-ట్రజరర్ ఆఫ్ (ఐఎస్ టిఈ) పాల్గొన్నారు. ఆయన ఐఎస్ టిఈ విద్యార్థి చాప్టర్‌ను ప్రారంభించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్ టిఈ చాప్టర్ నిర్వహించే టెక్నికల్ వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు శిక్షణా సెషన్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్ టెక్నాలజీ రంగాల్లోని తాజా పోకడలు సాంకేతికతలపై అప్‌డేట్‌గా ఉండగలరని ఆయన అన్నారు. భవిష్యత్తులో కెరీర్ అవకాశాల కోసం విలువైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో విద్యార్థులకు మంచి అవకాశ మన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ (ఐఎస్ టిఈ) సభ్యుల కు జర్నల్‌లు, ప్రచురణలు ప్రత్యేకమైన వెబ్‌నార్లతో సహా విద్యార్థులకు సాంకేతి కత ఇంజనీరింగ్ విద్యరంగంలో నిపుణులు పరిశోధకుల అనుభవాల నుండి నేర్చు కునే అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. జాతీయ-స్థాయి పోటీల్లో పాల్గొనే అవకా శాలు, ఆవిష్కరణ పరిశోధనలను ప్రోత్సహించడం మొదలైన ఎన్నో ప్రయో జనాలు (ఐఎస్ టిఈ) స్టూడెంట్‌కు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఐఎస్‌టి.ఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదివ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో మానవ గౌరవం కోసమే నిశ్శబ్ద నడక

## - చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి



మదనపల్లె,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ 21,ది మూమెంట్ ఇండియా ముంబై వారి సహాయ,సహకారాలతో గ్రామజ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో స్థానిక ఎన్జీవో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దేశస్థాయిలో జరుగుతున్నాయి.ఇందులో భాగంగా కలికిరి ఇండియన్ పబ్లిక్ హైస్కూల్ నందు మానవ అక్రమ రవాణా పై నిశ్శబ్ద స్వేచ్ఛ కోసం నడక నిర్వహించారు. అక్టోబర్ 19వ తేదీ శనివారం స్వేచ్ఛ కోసం నడకనే బహుత్తర సైలెంట్ వాక్కును నిర్వహిస్తున్న ఈ బహుత్తర కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిద్దాం, బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే, మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందన్నారు. ఉమెన్ ట్రాఫికింగ్‌కు గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను తెలియజేస్తూ 1098,181 ప్రజలు అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించు కోవాలని కోరారు. కార్యక్రమంలో కలికిరి మండలంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ రిటైర్డ్ ఎంఈఓ ఆదినారాయణ సతీమణి సుజాత, ఉపా ధ్యాయుల బృందం పిల్లలు ప్రజా సంఘాలు కలికిరి గాంధీ విగ్రహ కూటమిలో మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా మానవహారం చేసిన ప్రతి ఒక్కరికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# 22 వ తేదీన సర్వసభ్య సమావేశం

కలికిరి మేజర్ న్యూస్ : ఈ నెల 22 మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భానుమూర్తి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరై మండల అభివృద్ధిపై చర్చించి సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

# పల్లె పండుగతో మారనున్న గ్రామపంచాయతీల స్వరూపం

## - సిసి రోడ్లుమౌలిక వసతులు కల్పనకు భూమిపూజ



రామసముద్రం, మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం, రామసముద్రం మండలంలో పెద్దఎత్తున పల్లెపండుగ కార్యక్రమాలు జరిగాయి. శనివారం మండలంలో పండుగ వాతావరణంలో జరిగిన నలభై ఏనిమిది కార్యక్రమాలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామ గ్రామాన స్థానిక ప్రజలు మంగళహరతులు పట్టి ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పనకు భూమిపూజ కార్యక్రమాలు జరిగాయి. ఎలవా నెల్లూరు పంచాయతీ రామాపురం నందు నూతనంగా మంజూరైన సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. కురజల పంచాయతీ దొడ్డిపల్లి నందు సిసి రోడ్లకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎలవా నెల్లూరు పంచాయతీ పైగడ్డ నందు సిసి రోడ్లకు, ఎగువ బొంపల్లి సిసి రోడ్లకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహిం చారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు అగ్రతాం బూలం వేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విలేఖరిపై బెదిరింపు చర్యలు

## నీ అంత చూస్తామంటు బెదిరించిన జెసిబి యజమాని వెంకటేశ్వర్లు



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండల కేంద్రంలో యదేచ్చగా మట్టి అక్రమ రవాణా చేస్తున్న శనివారం పత్రిక విలేఖరి ఫోటో తీసినందుకుగాను నీ అంత చూస్తాం నువ్వు ఎట్లా మండలంలో చేస్తావు అంటూ సుండుపల్లి మండలానికి చెందిన టిడిపి కార్యకర్త( జెసిబి ఓనర్) బెదిరించి అసభ్యకరమైన మాటలు మాట్లాడాడు. పత్రిక విలేకరిపై నువ్వు ఏమన్నా దేశాన్ని ఉద్ధరించే వాడివా, ఇది మా ప్రభుత్వం మాకు ఇష్టం వచ్చినట్లు మేము మట్టి తోలుతాం నువ్వు ఎవరు అడిగేదానికి అని, ని కథ చూస్తాం అని బెదిరించడం జరిగింది. మట్టి మాఫియా దారులు ఎమ్మార్వో ఎస్సైల కు సంబంధిత అధికారులకు లేని బాధ విలేకరులకు ఎందుకు అని అసభ్య మాటలతో చరవాణిలో మాట్లాడారు. ఎమ్మార్వోని వివరణ అడగగా మట్టి రవాణాకు అనుమతులు అడగలేదని నాకు సంబంధం లేదని చెప్పడం జరిగింది.

# యస్‌పియస్ హాస్పిటల్స్ ప్రథమ వార్షికోత్సవం




కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి పట్టణం ఆర్‌టీసీ బస్టాండ్ వెనుక వైపు స్థాపించిన యస్‌పి యస్ హాస్పిటల్స్ ప్రారంభించి ఏడాది పూర్తి అవుతున్న సందర్బంగా హాస్పిటల్ చైర్మన్ షేక్ అల్తాఫ్ సిబ్బందితో కలసి శుభాకాంక్షలు తెలిపారు, డాక్టర్ మొహమ్మద్ వసీమ్, డాక్టర్ షేక్ సిమ్రాన్ మాట్లాడుతూ కలికిరి మరియు చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలకి ఆధునిక వైద్యంతో మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నామని వారు తెలిపారు. ఇప్పుడు హాస్పిటల్‌లో అన్ని రకాల సేవలతో కలిపి 24 గంటలు డాక్టర్స్, సిబ్బంది, మెడికల్స్ స్టోర్ అందుబాటులో ఉంటాయని షేక్ అల్తాఫ్ తెలిపారు. సేవే మార్గంగా అతి తక్కువ ఖర్చుకి కార్పొరేట్ వైద్యం అందించడం సంతోషంగా ఉంది అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.





# విలేకర్లు కావలెను

18 సంవత్సరాలుగా ప్రజలలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేటి దినపత్రిక సూర్యపత్రికకు అన్నమయ్య జిల్లాలో క్రింది మండలాలలో పనిచేసేందుకు విలేకరులు కావలెను.

**గాలివీడు, సంబేపల్లి, వీరబల్లి, పెద్దమండెం, పిటీఎం, రామసముద్రం, నిమ్మనపల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, పీలేరు టౌన్, పీలేరు రూరల్**

**ఆసక్తి గలవారు కింది నెంబర్లను సంప్రదించగలరు**
**88975 94213, 95155 83664**


## నగరంలో పలు ప్రాంతాలను పరిశీలించిన నగర కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప, కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగర కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్లో భాగంగా లోహియా నగర్, కృపా నగర్, ఎస్‌బీఐ కాలనీ, ఏఎస్ఆర్ నగర్, ఆచార్య కాల నీ, రామరాజు పల్లి వంటి ముఖ్య ప్రాం తాలను సందర్శించారు. ఈ పర్యట నలో కమిషనర్‌తో కలిసి ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగ అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్శనలో కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, శుభ్రతను మెరుగుపర్చడం ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించారు. ఈ ప్రాంతాలు అధిక జనాభా ఉన్న చోటుగా, శానిటేషన్, వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా నిర్వహించడం అత్యంత అవసరం అని ఆయన తెలిపారు. వ్యర్థాల పారిశుధ్య విధానాలను పరిశీలించి, వర్షాకాలంలో నీరు నిలువకూడదు కాబట్టి తక్షణ చర్యలు తీసు కోవాలని అధికారు లను ఆదేశించారు. అలాంటి పరిస్థితులను నివారించడానికి అవసరమైన చర్యలు చేపడుతా మని ఆయన తెలిపారు. ఎస్బిఐ కాలనీ వద్ద డ్రైనేజీ నిర్మాణాలకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్శనలో కమిషనర్, స్థానిక సమాజంతో సంబంధాలు పెంచడం, ప్రజల సమస్యలను తెలుసుకోవడం మరియు అవగాహన పెంచడం పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమం లో సూపర్ డేటింగ్ ఇంజనీర్ చెన్నకే శవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాపరెడ్డి, శానిటేషన్ విభాగ అధికారులు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండండి

## సిఐ రోషన్ ఎస్సై ప్రతాపరెడ్డి

కమలాపురం, మేజర్ న్యూస్ : సైబర్ నెరగాల భారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ రోషన్ ఎస్సై ప్రతాపరెడ్డి తెలిపారు శనివారం ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర్లు గారి ఉత్తర్వులు మేరకు కమలాపురం సిఐ ఎస్.కె రోషన్, ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, సిబ్బంది సహకారంతో అవేర్నెస్ బ్యానర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ, టౌన్ పరిధిలో ప్రజలకు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, హెల్ప్‌లైన్ నంబర్లు, మహిళా సమస్యల పరిష్కారం తెలు పుతూ బ్యానర్లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సైబర్ నేరగాళ్లు ఏదో ఒక రూపంలో ప్రజలను మోసగిం చేందుకు చూస్తున్నారని ప్రజలందరూ అలాంటి వారిని నివారించేందుకు అప్రమ త్తంగా ఉండాలన్నారు ప్రజలు సైబర్ నేరగాల మోసగా మోసాలకు



బలికాకుండా కమలాపురం క్రాస్ రోడ్ లో పోలీస్ కు సంభందించిన టోల్ ఫ్రీ నంబర్ల హెల్ప్ లైన్ నంబర్ల తెలుపుతూ పలు చోట్ల బ్యానర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు బ్యానర్ రూపంలో ప్రచారం చేపట్టి అవగాహన కల్పిస్తున్నందుకు కమలాపురం ప్రజలు స్థానిక పోలీసులకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షాలవల్ల దెబ్బతిన్న ఉద్యాన పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారులు



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేములలో శనివారం ఉదయం ఉద్యాన పంటలు ఉల్లి,అరటి, టమోటా వంటి పలు పంటలను పులివెందుల ఉద్యాన అధికారి జి .రాఘవేంద్ర రెడ్డి, అరటి పరిశోధన స్థానం తెగుళ్ల శాస్త్రవేత్త సునీల్ కుమార్ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి పలు సూచనలు చూసించారు. ముందుగా ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ఉద్యాన పం టలు నష్ట పోకుండా చేపట్టవలసిన సస్య రక్షణ చర్యలను రైతులకు తెలిపారు. రైతుల తోటలను పరిశీలించి ఉల్లి పంట, చీని పంట ,అరటి పంట, చామంతి పంటలకు తెగుళ్ల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా తెగుళ్ల బారిన పడిన పంటలు దెబ్బతిన్నప్పుడు సమయానికి ఉపయోగించవలసిన ఎరువులను, మం దుల గురించి రైతులకు తెలియజేశారు,అరటి లో తీసు కోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది హారిక, నందిని మరియు గ్రామ రైతుల పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుల అరెస్టు

## 86.500 గ్రాముల బంగారం రికవరీ ...వాటి విలువ రూ. 6 లక్షలు

## విలేకరుల సమావేశంలో డిఎస్పి కృష్ణమోహన్

రాయచోటి, మేజర్‌న్యూస్: గత జూన్ నెలలో రాయచోటి పట్టణం గాలివీడు రింగురోడ్డు సమీపంలోని లక్ష్మీపురంలోని రెండు ఇళ్ల లో దొంగతనం చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి నట్లు డిఎస్‌పి కృష్ణమోహన్ తెలిపారు. శనివారం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదే శాల మేరకు అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ఐలు నరసింహా రెడ్డి, అబ్దుల్ జహీర్ తన సిబ్బందితో కలిసి గాలివీడు రింగ్ రోడ్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరినీ అదుపు లోకి తీసుకోవడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లా కావలి మండలం మానస హాల్ సెంటర్ కు చెందిన నడింపల్లి గోపి, గుడి పిల్లపాడు లక్ష్మీ గణపతి వీధికి చెందిన లింగు బేరి రాంబాబుల దగ్గర నుంచి 86.500 గ్రాముల బంగారు రికవరీ చేసినట్టు ఆయన తెలిపారు. ఇందులో రెండు బంగారు చైన్లు, ఒక బంగారు కడియం, బంగారు నల్లపూసల దండ, నాలుగు బంగారు గాజులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 6 లక్షలు



అవుతాయని ఆయన తెలిపారు. ఈ ముద్దాయిలు గతంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలో కనిగిరి, వేదాయ పాలెం, ఎల మంచిలి, పత్తిపాడు, సింగరాయకొండ, జలదంకి, పొదిలి, చిలకపూడి, పామూరు, ఒంగోలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. ముద్దాయిలను చాకచక్యంగా అదుపు లోకి తీసుకొని వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి బంగారం రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన అర్బన్ సీఐ చంద్రశేఖర్, ఎస్.ఐ నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, సిబ్బంది రామ చంద్ర, బర్కతుల్లా, మహేంద్రనాయుడు, పెంచలయ్య, మహేంద్రను ఆయన అభినందించారు.

# మోయడానికి మేమున్నాం మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు మోరగుడి నందు నివాసం వుంటున్న చౌడం బాలకొండు (84) వృద్ధుడు అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు గారిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు మధ్యహ్నాం 11:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,సుబహన్(ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్),అహమద్ హుస్సేన్,కృపా అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,సురేష్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే తమను సంప్రదించాలన్నారు.

# కడపలో కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ :కడప నగరంలో శనివారం కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి ఉదయం విజిట్లో భాగంగా లోహియా నగర్, కృపా నగర్, ఎస్‌బీఐ కాలనీ, ఏఎస్ఆర్ నగర్, ఆచార్య కాలనీ మరియు రామరాజు పల్లి వంటి ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ పర్యటనలో కమిషనర్‌తో కలిసి ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్శనలో కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి గారు, ప్రజల ఆరోగ్యం, శుభ్రతను మెరుగుపర్చడం ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించారు. ఈ ప్రాంతాలు అధిక జనాభా ఉన్న చోటుగా, శానిటేషన్ మరియు వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా నిర్వహించడం అత్యంత అవసరం అని ఆయన తెలిపారు. కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి డ్రైనేజి వ్యవస్థలు, వ్యర్థాల పారిశుధ్య విధానాలను పరిశీలించి, వర్షాకాలంలో నీరు నిలువకూడదు కాబట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాంటి పరిస్థితులను నివారించడానికి అవసరమైన చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ఎస్బిఐ కాలనీ వద్ద డ్రైనేజీ నిర్మాణాలకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్శనలో కమిషనర్ గారు స్థానిక సమాజంతో సంబంధాలు పెంచడం, ప్రజల సమస్యలను తెలుసుకోవడం మరియు అవగాహన పెంచడం పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ప్రజలకు తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన ప్రోత్సహించారు, తద్వారా అభివృద్ధి ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగ అధికారుల సహకారంతో,



ఈ సందర్శన నగర సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన సమన్వయాన్ని చాటుతోంది. విభాగాల మధ్య సమర్థవంతమైన కమ్యూనికేషన్ మరియు సహకారం, నగరాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి అత్యంత అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి, సూపర్ డేటింగ్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాపరెడ్డి, శానిటేషన్ విభాగ అధికారులు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# మునగ ఆకుతో మెరుగైన ఆరోగ్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ సరాజ్



కలికిరి మేజర్‌న్యూస్ : మునగాకు తినడం ద్వారా తల్లులకు పిల్లలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సర్పంచ్ సూచించారు. వాయల్పాడు ప్రాజెక్టు పరిధిలోని కలికిరి మండలం మహోల్ సెక్టార్ నందు ఐసిడిఎస్ సమక్షంలో మునగాకు అనగా మౌరింగాగ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మునగ ఆకు, కాయలు యొక్క ప్రాధాన్యతను తల్లులకు వివరించడం జరిగినది. మునగని ప్రతిరోజు ఆహారం లో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని మునగాకు యొక్క ప్రయోజనాలను తల్లులకు తెలియజేయడం జరిగినది. ఈ సమా వేశంలో సెక్టార్ సూపర్వైజర్ సర్తాజ్, అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# టెంకాయల వేలం ద్వారా గండి అంజన్నకు 80 లక్షల ఆదాయం

## ఈవో వెంకటసుబ్బయ్య

చక్రాయపేట, మేజర్‌న్యూస్: గండి క్షేత్రంలో శనివారం టెంకాయల విక్రయించుకునే హక్కు ద్వారా గండి క్షేత్రానికి 80 లక్షలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. వీటితోపాటు మరికొన్నిటికి సంబంధించి వేలంపాట నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లా దేవాదాయ కాక తనిఖీదారులు శివయ్య ఆధ్వర్యంలో ఈ వేలంపాట నిర్వహించారు. పెండ్లిమర్రి మండలం సోగలపల్లె గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి 80 లక్షలకు హెచ్చు పాట పాడి టెంకాయలను విక్రయించుకునే హక్కు పొందారు. గత సంవత్సరం టెంకాయల వేలంపాట 52 లక్షల 20 వేలు పోగా ఈ ఏడాది 27 లక్షల 80 వేల రూపాయలు అదనంగా గండి క్షేత్రానికి ఆదాయం సమకూరిందని ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎలక్ట్రికల్ సామాన్ల సరఫరా ఖాళీ నెయ్యి డబ్బాలు, ప్లాస్టిక్ సంచులు, వస్త్రాల సరఫరా తదితర వాటికి వేలంపాట నిర్వహించగా 1,37,126 ఆదాయం చేకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి చైర్మన్ కావలి కృష్ణ తేజ, మాజీ చైర్మన్లు వెంకటస్వామి, రాజారావు, సీఐ నాగరాజు, ఎస్సై కృష్ణయ్య, ఆలయ సూపరిండెంట్ షరీఫ్ ఆలయ ఇన్స్పెక్టర్ రవి స్టోర్ మేనేజర్ రఘు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# కార్మికుల సమస్యల పరిష్కరము కొరకు చొరవ తీసుకోండి

## చీఫ్ ఇంజనీర్‌కు వినతిపత్రం ఇచ్చిన యూనియన్ నాయకులు.



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ ఆర్‌టిపిపి ఎపిజెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్య నిర్లక్ష వైఖరికి నిరసన రెండు రోజుల పాటు నల్ల బ్యాడ్జి లను ధరించి నిరసన తెలిపిన అనంతరం ఎపి ఎలెట్రిసిటీ వర్కర్స్ యూనియన్ నాయకత్వం ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ గౌరీపతిని కలిసి వినతిపత్రం ఇచ్చింది. ఈ సందర్భముగా ఎపి ఎలెట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి యూనియన్ ప్రాంతీయ నాయకులు జి .చంద్ర శేఖర్ శేఖర్ వి.గంగయ్య , డి.పుల్లారెడ్డిలు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరం విషయములో ఎపి జెన్‌కో యాజమాన్యం త్రీవ్రమైన నిర్లక్షంగా వ్యవహరిస్తుండంతో రెండు రోజుల పాటు నల్ల బ్యాడ్జి లతో విధులకు హాజరై నీరసం తెలియచేశామని ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించని పక్షంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు . కార్మికులలో ఉన్న ఆవేదన ను అసంతృప్తి ని తెలియచెప్పటానికే నిరసన చెప్పాల్సివస్తున్నదని అన్నారు .పెర్మనెంట్ ఉద్యోగులు చేస్తున్న పనినే కాంట్రాక్టు కార్మికులు చేస్తుంటే పెర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా జీత భత్యాలు ఇవ్వాల్సిందేనని సుప్రీం కోర్ట్ చెప్పినప్పటికీ విద్యుత్ సంస్థల్లో అది అమలుకావడం లేదన్నాను. కాంట్రాక్టు కార్మికులకు గడచినా ఐదేళ్లతో ఉన్న సౌకర్యాలను సైతము తొలగించారని అన్నారు . వి .డి .ఏ ను మొదట తీసివేశారని తాజాగా సర్వీస్ ఇన్సెంటివ్ కూడా తొలగించారని ఆవేదనను వ్యక్తం చేసారు . విద్యుత్ సంస్థల్లో పెర్మనెంట్ చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి నిలుపుకోలేదని అన్నారు . తెలంగాణ లో కాంట్రాక్టు కార్మికులను పెర్మనెంట్ చేశారని అదే తరహాలో కనీసం ఈ ప్రభుత్వం అయినా ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కాంట్రాక్టు కార్మికులను పెర్మనెంట్ చేయాలనీ కోరుతున్నామని అన్నారు .గతములో విద్యుత్ సంస్థల్లో కాంట్రక్టు కార్మికులను చంద్ర బాబు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు పెర్మనెంట్ చేశారని గుర్తు చేశారు .అలాగే కాంట్రక్టు కార్మికులకు 2022 ఏప్రిల్ నుండి నుండి వేతనాలు పెంపుదల చేయాల్సి ఉండగా 2023 ఆగష్టు నుండి వేతనాలు పెంచారని 16 మాసాల పి ఆర్ సి అరియర్స్ కూడా చెల్లించాలని కోరుతున్నామన్నారు. .చీఫ్ ఇంజనీర్ ను కలిసిన వారిలో ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సి .ఓ హరి ఓబుల రెడ్డి , యస్. జి .శేఖర్, వెంకట రమణ, రాజు, సుధాకర్‌లు ఉన్నారు.

# ప్రకృతి వర ప్రసాదం మునగచెట్టు

## చిట్వేల్ సిడిపిఓ రాజేశ్వరి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అత్యంత పోషక విలువలు కలిగి, ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్న మునగాకు, మునగ కాయలను ప్రతి ఒక్కరూ విధిగా తీసుకోవాలని చిట్వేల్ సిడిపిఓ రాజేశ్వరి పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి మరియు మూడవ బుధవారం సామాజిక వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ. అయితే తుఫాన్ కారణంగా బుధవారం జరగవలసిన సామాజిక వేడుక కార్యక్రమాన్ని శనివారం చిట్వేల్ ప్రాజెక్టులోని 144 అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. సామాజిక వేడుకలో భాగంగా నిర్వహించే పోషణ వేడుక కార్యక్రమంలో అద్భుత ఔషధ గుణాలు కలిగిన మునగాకు ద్వారా కలిగే ప్రయోజనాలను, మునగాకుతో తయారుచేసే వివిధ వంటకాలను అంగన్వాడీ కేంద్రంలోనే వండి తల్లులకు వివరించారు.ఆ వంటకాలను తల్లులకు, పిల్లలకు తినిపించడం జరిగింది.

ఈ సందర్భంగా మిట్టపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన మొరింగా ఫెస్టివల్ కార్యక్రమానికి చిట్వేల్ సిడిపిఓ రాజేశ్వరి హాజరై మునగాకు వంటకాలను చేసి, ప్రదర్శించి,తల్లులకు పిల్లలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విటమిన్ ఏ, సి పుష్కలంగా ఉండే మునగాకులో కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ అధికంగా ఉంటుందన్నారు. ఆయుర్వేదం లో 300కు పైగా వ్యాధులు నయం చేయడంలో మునగాకును ఔషధిగా వాడుతున్నారన్నారు. పాలకంటే 18 రెట్లు అధికంగా కాల్షియం కలిగిన మునగాకు తినడం వల్ల శరీరంలో కొవ్వు తగ్గి,రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.అంతేకాకుండా డయాబెటిక్ నియంత్రణ,అల్సర్,క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నిరోధకంగా కూడా పనిచేస్తుందన్నారు.శరీరంలో రక్తాన్ని, కిడ్నీలను శుద్ధి చేస్తుందని అలాగే థైరాయిడ్, పీసీఓడీ, శ్వాసకోశ వ్యాధుల లాంటి జబ్బులకు చక్కగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నగిరిపాడులో గ్రేడ్ వన్ సూపర్వైజర్ వసుంధరమ్మ, మార్గోపల్లిలో గ్రేడ్ 2 సూపర్వైజర్ సురేఖ రాణి, పెనగలూరు మండలంలో గ్రేడ్ వన్ సూపర్వైజర్లు విజయకుమారి, విశాలాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు, తల్లులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడప నగర టిడిపి అధ్యక్షుని పై గుర్తు తెలియని దుండగులు దాడి



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప నగరంలో శనివారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో టిడిపి నగర అధ్యక్షులు సానప రెడ్డి శివ కొండారెడ్డి మనసా కళ్యాణ మండపం సమీపంలో పాల కేంద్రం దగ్గర ఇంటికి కావలసిన వస్తువులు తీసుకొని పోవుచున్న సందర్భంగా గుర్తు తెలియని ముగ్గురు యువకులు రెండు బైకుల్లో వచ్చి కర్రలతో మరి కొంతమంది మారుణ ఆయుధాలతో కాపు కాయిగా వారిలో ముగ్గురు వివక్షణారహితముగా కర్రలతో దాడి చేసి కర్రలు అక్కడే పడేసి పారిపోవడం జరిగింది ఈ విషయాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీని కలిసి విషయం తెలియజేస్తూ కడప నగరంలో ఎప్పుడు కూడా ఇలాంటి సంస్కృతి లేదు మరి ఈ మధ్య ఎందుకో టిడిపి అధికారంలో ఉన్న నగర టిడిపి అధ్యక్షుడిపైనే ఇలా జరగడం చాలా దారుణమని కాబట్టి దాడి చేసిన వారు వారితో చేయించినవారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ దాడి చేసిన వారు ఎంతటి వారైనా తప్పకుండా కఠినంగా శిక్షిస్తామని మాట ఇవ్వడం జరిగింది అదేవిధంగా అమీర్ బాబు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సాలపురెడ్డి రవి, శంకర్ రెడ్డి, కొండా సుబ్బయ్య, ఇమ్రాన్ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్. నాసర ఆలీ, మామిళ్ళ శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణంతో హనుమచ్ఛాస్త్రికి శాశ్వత కీర్తి

## పద్మప్రియ చంద్రారెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: బ్రౌన్ గ్రంథాలయం పేరు వినిపించగానే డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి గుర్తుకొస్తారనీ, ఆయన వ్యక్తిత్వం ఎందరికో స్ఫూర్తినిచ్చిందనీ రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి అన్నారు. డాక్టర్ జానమద్ది 99వ జయంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి, కొండూరు పిచ్చమ్మ వెంకటరాజు స్మారక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలోఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు తన కార్యాల యంలో జానమద్ది చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన పద్మప్రియ చంద్రారెడ్డి మాట్లాడుతూ విదేశీయుడ్కెనా సి పి బ్రౌన్ తెలుగుపట్ల చూపిన మక్కువ అందరికి స్ఫూర్తినిచ్చిందన్నారు. తెలుగు భాషా పరిరక్షణకు బ్రౌన్ చేసిన కృషికి నివాళిగా డా జానమద్ది హనుమచ్ఛాస్త్రి ఎంతో శ్రమకోర్చి బ్రౌన్ గ్రంథాలయాన్ని నిర్మించి వారి జ్ఞాపకంగా తెలుగువారికి గొప్ప కానుక ఇచ్చారని కొనియాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లయన్ కల్లూరు బాల యల్లారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష రక్షణకు బ్రౌన్ కృషిచేస్తే ఆయన ఘనతను శాస్త్రి' నేటి తరానికి ఈ గ్రంథాలయం ద్వారా అందించారన్నారు. కొండూరు జనార్దన రాజు మాట్లాడుతూ డా. జానమద్ది తననెంతో ప్రోత్సహించారనీ, తనకు కూడా ఆయన వల్లనే తెలుగుపై అభిమానం ఏర్పడిందనీ అందుకే కైఫియత్తులకు అక్షరరూపం ఇవ్వగలిగామన్నారు. ఆయన పేరిట స్మారక సంచిక తేవడం తనకు ఆయన పైగల అభిమానానికి గుర్తని చెప్పారు ఈ కార్యక్రమంలో గొబ్బూరి కోటేశ్వ రరావు, జ్యోతి జార్జి, విజయ్, డేవిడ్, నారాయణ, వీరయ్య, బాబు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు భాషను అమలు చేయాలి

## డా.. మూల మల్లికార్జున రెడ్డి డా.తవ్వా వెంకటయ్య



కడప కల్చరల్, మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో తెలుగు భాష అమలు తీరు ఐదు శాతం కూడా లేదని విశ్వవిద్యాల ఉపకులపతి చొరవ తీసుకొని అంతర్గత పరిపాలన వ్యవహారాల్లోనూ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లోనూ తెలుగు భాష అమలు చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డికి ఆ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య విన్నవించారు. విశ్వవిద్యాలయం పరిధిలో తెలుగు భాష అమలు జరపాలని అలాగే విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్న అనుబంధ కళాశాలలో ప్రతినెల ఒక సాహితీ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించేలా ఉపకులపతి అనుబంధ కళాశాలలకు ఆదేశాలు జారీ చేయాలని డా. తవ్వా వెంకటయ్య కోరారు ఈ సందర్భంగా ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడు తూ విశ్వవిద్యాలయ పరిధిలో తెలుగు భాష అమలు కోసం పాలక మండల సభ్యులుగా తాను చొరవ తీసుకుంటానని వెల్లడించారు. ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ దీనిని వీలైనంత త్వరగా అమలు జరిపి తెలుగు భాష అమలకు కృషి చేస్తానన్నారు.తమ విశ్వవిద్యా లయ పరిధిలో ఉన్న అనుబంధ కళాశాలకు తక్షణమే ఆదేశాలు జారీచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా డా.తవ్వా వెంకటయ్య పాలకమండలి సభ్యులకు, ఉపకులపతి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని రాయల సీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తస్లీమ్ , లక్ష్మీ దేవి లు మండి పడ్డారు శనివారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మంచి కూటమి ప్రభుత్వం' పేరిట మద్యం దుకాణాలను ఏ నిబంధనలు లేకుండా అనుమతించడాన్ని వారు తప్పుబట్టారు గత మూడు రోజులుగా రాష్ట్రంలో అనేకచోట్ల నిబంధనలు పాటించకుండా, ముందస్తు ప్రకటనలు లేకుండా మద్యం షాపులు ఏర్పాటు చేయడాన్ని మహిళలు, వివిధ వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నా ఈ కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు ఈ ప్రభుత్వానికి మహిళలకు మహిళల పట్ల చిత్తశుద్ధి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో షాపులు ఎక్కడ పెట్టాలనే విషయం స్పష్టం చేసి లైసెన్సులు జారీ చేసేవారని, కూటమి ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరించడం ఎవరి సంక్షేమం కోసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మద్దతుదారుల లాభాలు, ప్రభుత్వ ఆదాయం తప్ప మత్తు పదార్థాలు తాగడంతో మహిళలపై చిన్నారులపై వృద్ధులపై తాగిన మైక్యంలో అత్యాచారాలు ఇపురీతంగా పెరిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మరోపక్క ఇళ్లల్లో దాడులు, తాగిన మైకంలో మంచి చెప్పే వారి పైన కూడా దాడులు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని వారన్నారు. దీనికి తోడు రకరకాల హింసలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మంచి మద్యం మత్తును కలిగించదా, ఆ పేరుతో 800 షాపులను పెంచడం మద్యపానాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. మద్యం షాపుల్లో వాటాలు అక్రమంగా పొందుతున్న ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా అక్రమ అమ్మకాలను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజల ఘోష ఆలకించి మద్య నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

# నిందితులను అరెస్టు చేయకపోతే ఆందోళన తప్పదు

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర



కడప సిటి.మేజర్‌న్యూస్: జిల్లాలోని పెండ్లిమర్రి మండలం యాదవాపురానికి చెందిన ఆదిమూలం శ్రీనివాసు హత్య కేసులో ప్రధాన నిందితులు నాగ పుల్లారెడ్డి , చిన్న పుల్లారెడ్డిలను అరెస్టు చేయకుండా పోలీసులు నిందితుల పై ప్రేమ చూపటం సరైనది కాదని వెంటనే దోషులను అరెస్టు చేయకపోతే ఆందోళన తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలిచంద్ర హెచ్చరించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన భూ కబ్జా దారులు ఏప్రిల్ 2వ తేదీన ఆదిమూలం శ్రీనివాసులు ను అత్యంత కిరాతకంగా హత్య చేసి చంపేశారని ఆరోపించారు. భూ వివాదం పరిష్కారం చేయాలని గత ప్రభుత్వంలో అనేక సార్లు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసినా పోలీసులు రెవెన్యూ అధికారులు కబ్జాదా రులకు కొమ్ము కాశారని విమర్శించారు. హత్య జరిగి ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకు ప్రధాన నిందితులను ఇంకా అరెస్టు చేయకుండా పోలీసులు నేరస్తులపై ప్రేమ చూపిస్తున్నారన్నారని చెప్పారు గతంలో పెండ్లి మర్రి ఎస్ఐగా పనిచేసిన పోలీసు అధికారి హత్య కేసును ప్రమాదంగా మార్చే ప్రయత్నం చేస్తే సస్పెండ్ అయ్యా రని గుర్తు చేశారు గతంలోని సిఐ, డీఎస్పీలు కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని వీటిపై ఆందోళన చేస్తే అదనపు ఎస్ పి వెంకట రాముడు నేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందం (సిట్) వేశారన్నారు సిట్ విచారణ చేపట్టి ఏం చేసిందో ఇప్పటికి తెలియదన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే నేరస్తులతో చేతులు కలపడం సరి కాదన్నారు భాదితులు భూమి వివాదం పరిష్కారం చేయాలని హత్య కేసులో ప్రధాన నిందితులు నాగ పుల్లారెడ్డి, చిన్న పుల్లా రెడ్డిలను అరెస్ట్ చేసి మాకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసు అధికారులకు రెవెన్యూ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కోలేదన్నారు ఎన్డీయే కూటమి (టిడిపి) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినా పోలీసులు అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు మరో వైపు నేరస్తులు బాధితులను , సాక్షులను, బంధువులను, గ్రామస్తులను చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు హత్య కేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేయకుండా వారిపై పోలీసులకు ప్రేమ ఎందుకు చూపించున్నారో చెప్పాలన్నారు ప్రధాన నిందితులను నాగ పుల్లారెడ్డి చిన్న పుల్లారెడ్డి లను వెంటనే అరెస్టు చేయకపోతే అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె సి బాదుల్ల, వి గంగా సురేష్, బాధితులు ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థుల వసతి గృహములు తనిఖీ చేసిన బద్వేల్ సివిల్ జడ్జి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండలం లోని బాల బాలికల వసతి సముదాయాలను, వృద్ధాశ్రమాలను శనివారం హై కోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ఉత్తర్వుల మేరకు మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి వై.జి.పద్మశ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయిత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు బ్రహ్మంగారి మఠం మండలంలోని ముడమాల గ్రామ పంచాయితీలో ఉన్నటు వంటి బాలమ్మ సత్రం వృద్ధాశ్రమును,స్థానికంగా ఉన్న యసి.బాలుల వసతి గృహములు మొదటి, రెండవ, ఎస్సీబాలికల వసతిగృహము మొదటి, రెండవది తనిఖీ చేసి వృద్ధాశ్రమ పరిసరాలను,భోజనశాలను పడకగదులను, బాత్రూం, టాయిలెట్స్, బిల్డింగ్స్ కట్టడం పరిశీలించి యాజమాన్యానికి తగు సలహాలు చూచనలు ఇచ్చారు. తర్వాత బాలబాలికల వసతి గృహములను పరిశీలించి హాస్టలు వెల్ఫేర్ అధికారులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. గవర్నమెంట్ నుండి వచ్చే ప్రతి సదుపాయాలను పిల్లలకు అందించాలని వారి పట్ల బాధ్యత కలిగి విద్యా బుద్దుల పట్ల జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మండల న్యాయసేవా అధికార సంస్థ వారు,మరియు బి.మఠం పోలీసు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు క్రాస్ రోడ్డు మద్దూరు కాలనీలో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన జరిగింది వివరాల్లోకి వెళ్తే అట్లూరు ఓబులమ్మ (60) పూరి గుడిసెలో నివాసం ఉంటుంది ఆమె గుడిసెలో వంట చేసుకుంటుండగా ఒక్కసారిగా విద్యుత్తు షాక్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి గుడిసె లోపల వ్యాపించి లోపల ఉన్న దుస్తులు, బియ్యం, సామాగ్రి కాలిపోయాయి ఈ ఘటనలో సుమారు 50వేలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు తెలిపింది విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి, అట్లూరు మండలం ఎంపీపీ పొత్తపి రమాదేవి, టిడిపి నాయకుడు పొత్తపి నరసింహులు సహాయక చర్యలు చేపట్టారు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితురాలు అట్లూరు ఓబులమ్మ కోరారు

# ఎన్డీఏ పాలనలోనే గ్రామాల అభివృద్ధి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని ఈ తంబళ్లపల్లెలో శనివారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ ఎక్స్ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు కొని రెడ్డి రితీష్ కుమార్ రెడ్డి పాల్గొని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిమెంట్ రోడ్లు పల్లె ప్రగతికి అవసరమైన అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. పల్లె ప్రగతి పండుగ వాతావరణంలో నిర్వహించిన కార్యక్రమంలో బద్వేల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోసన్న మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కలసపాడు మండల టిడిపి నాయకులు పామూరు బాలిరెడ్డి మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు పామూరు వెంకటరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రాంతూ ఈ తంబళ్లపల్లె నాయకులు రసూలు వీరారెడ్డి నారాయణరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాజీ డీలర్ రోశిరెడ్డి వెంకటేశ్వర వైన్స్ యజమాని పాల కొలనురమణారెడ్డి నాయబ్ రసూల్ కార్పెంటర్ అబ్దుల్ మాది సర్పంచ్ మహబూబ్ బాషా ఉమేష్ రెడ్డి స్వామి రెడ్డి కిరణ్ రమేష్ జార్జి కళ్యాణ్ అనిల్ ఓబులేష్ సంజీవయ్య ఏస్ రాజు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తమలపల్లె టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



గోపవరం, మేజర్‌న్యూస్: సమీపంలో ఇంటర్ విద్యార్థినిపై విగ్నేష్ అనే యువకుడు పెట్రోలు పోసి దాడి చేసిన విషయం తెలిసిందే, ఈ ఘటనపై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సీరియస్ అయ్యారు. సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యార్థినికి 80% గాయాలయ్యాయని తెలిపారు. చిన్నప్పుడు నుండి యువకుడు విగ్నేష్ విద్యార్థినికి పరిచయం ఉందని తెలిపారు .ఇద్దరు బద్వేల్ రామాంజనేయ నగర్ కు చెందిన వారిని వెల్లడించారు. నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింప చర్యలు చేస్తున్నామని తెలియజేశారు. నిందితుని త్వరలో అరెస్టు చేసి వాస్తవాలను వెలికిస్తామన్నారు.

# రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలకు వేదాస్ విద్యార్థులు ఎంపిక

విద్యార్థులను అభినందించిన- కరస్పాండెంట్ - ప్రిన్సిపాల్



వల్లూరు, మేజర్‌న్యూస్ : చదువుతోపాటు క్రీడలు అవసరమని ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్ కుమార్ అన్నారు, వల్లూరు మండల పరిధిలో ఉన్న వేదస్ పబ్లిక్ స్కూల్ నందు చదువుతున్న ఎన్ సింధూర, డి జానిత్, సి.వి లక్ష్మీనాద్ రెడ్డిలు జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీలో పాల్గొని విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం అన్నమయ్య జిల్లా నందలూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీలో వేదాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారన్నారు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు 14 ఏళ్ల లోపు ఉన్న విద్యార్థులకు,17 ఏళ్లలోపు ఉన్న విద్యార్థులకు నిర్వహించిన క్యారమ్స్ పోటీలలో జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం అభినందనీయమన్నారు, ప్రతి విద్యార్థికి చదువు ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరం అన్నారు, క్రీడల పట్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు, ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేష్, వేదాస్ పబ్లిక్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# దేశమంతా ఒకే సారి ఎన్నికలు అసాధ్యం

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సంగటి మనోహర్



కడప ఎర్రముక్కపల్లె, మేజర్‌న్యూస్: దేశమంతా ఒకే సారి ఎన్నికలు జరపడం అసాధ్యమని ఈవీఎం ముద్దు, బ్యాలెట్ ముద్దు అని జమిలి ఎన్నికల నిర్ణయం పిచ్చి తుగ్లక్ నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఏపి సిసి ముఖ్య అధికార ప్రతినిధి డా ఎన్ తులసి రెడ్డి అన్నారు శనివారం నగరంలోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు సంగటి మనోహర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల అక్రమాలు ఈ వీ ఎం ల అవకతవకలు సహా ఏక కాలంలో జమిలి ఎన్నికల నిర్వహణ విధానం పై చేర్చేందుకు నిర్వహించిన ప్రత్యేక చర్చా వేదిక లో ముఖ్య అతిథిగా హాజరైన తులసి రెడ్డి అన్నారు జమిలి ఆచరణ సాధ్యం కాదని,అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలే ఈ వీ ఎం లు వాడకుండా బ్యాలెట్ పేపర్ వాడుతున్నప్పుడు మనమెందుకు బ్యాలెట్ పేపర్ వాడకూడదని ఆయన అన్నారు దేశమంతా లోక్ సభకు,అన్ని రాష్ట్రాల అసెంబ్లీ లకు,స్థానిక ప్రభుత్వాలకు ఒకేసారి ఎన్నికలు జరపడం (జమిలి ఎన్నికలు) సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకు 18 రాజ్యాంగ సవరణలు చేయాలని హితవు పలికారు. ఇప్పటికే బిజెపి సీనియర్ నేత ఎల్ కె అద్వానీ,సుబ్రమణ్య స్వామి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ ఈ వీ ఎం లను వ్యతిరేకిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఈకార్యక్రమంలో జిల్లా శాంతి సంఘం ప్రధాన కార్యదర్శి కే రాజారత్నం ఐజాక్,ఆవారు మల్లికార్జున, చంద్రశేఖర్, రవిశంకర్ రెడ్డి, షేక్ అమీన్ పీరా, అఫ్జల్ ఖాన్, సయ్యద్ సలావుద్దీన్, డాక్టర్ శ్రీనివాసులు, అబ్దుల్ సత్తార్, గోసాల దేవి, శాంతయ్య, కదిరి ప్రసాద్ గౌడ్, సుబ్బరామయ్య, షేక్ ఉమేరా, శ్యామలమ్మ, నాగరత్న గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కడప ఆర్డీఓను కలిసిన ఏపీ రాష్ట్ర మాలమహానాడు నాయకులు (జాకట విజయ శేఖర్ వర్గం)

కడప మేజర్ న్యూస్: కడప ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్‌ను శనివారం ఏపీ మాలమహానాడు కడప నగర అధ్యక్షుడు చెంచుల డేవిడ్ సత్యరాజ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆర్డీఓకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జాకట విజయ శేఖర్ ఆధ్వర్యంలో అణగారిన వర్గాలు,బడుగు జీవుల అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేయాలని కోరారు.అర్హులైన ఆయా వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందించి ఆదుకోవాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఏపి మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు జేష్టాది భాస్కర్, ప్రొద్దుటూరు అధ్యక్షులు ఎర్రమసు సునీల్ పాల్గొన్నారు..

